

వన మహోత్స వానికి ప్రణాళికా బద్ధంగా కృషి 2

ప్రజాజ్యోతి
నిజామాబాద్ కామారెడ్డి
గురువారం । 19 । జూన్ । 2025 పేజీలు 7



# వరినాట్లు షురూ

ఎల్లారెడ్డి జూన్-18( ప్రజా జ్యోతి)
మండల పరిధి గ్రామాల్లో  ఖరీఫ్ సీజన్‌కు వ్యవసాయ పనులు ప్రారంభమయ్యాయి. పలు గ్రామాల్లో బోరునీటి సౌకర్యం ఉన్న రైతులు నాట్లు ప్రారంభించారు. తిమ్మాపూర్, తిమ్మారెడ్డి ఇతర గ్రామాల్లో నాట్లు వేసే పనుల్లో రైతులు నిమజ్ఞమై ఉన్నారు. మరి కొందరు పొలాలు దమ్ము చేసి వరి విత్తనాలు వెదజల్లే పద్ధతిని అవలంభిస్తున్నారు.







## మర్యాదపూర్వక కలయిక

నిజామాబాదు రూరల్ ఆర్ సి ప్రజాజ్యోతి .. హైదరాబాద్లో నిజామాబాద్ జిల్లా ఇన్చార్జి మంత్రి గా నియమితులైన శ్రీమతి అనసూయ సీతక్క ని హైదరాబాదులోని మంత్రి క్యాంప్ ఆఫీసులో నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతి రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి, శాలువా కప్పి సన్మానించడం జరిగింది. అనంతరం రూరల్ నియోజకవర్గం, నిజామాబాద్ జిల్లా గురించి, పార్టీ బలోపితం , ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల గురించి ఇన్చార్జి మంత్రి అనసూయ సీతక్క తో నిజామాబాదు రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతి రెడ్డి చర్చించడం జరిగింది.

## నూతన ప్రభుత్వ మాతా శిశు ఆరోగ్య కేంద్రాన్ని అందుబాటులోకి తేవాలి

**సిపిఎం జిల్లా కమిటీ డిమాండ్.**



నిజామాబాదు అర్బన్ ప్రజాజ్యోతి జూన్ 18: జిల్లా కేంద్రంలో ప్రభుత్వ నూతనంగా నిర్మించిన మాత శిశు ప్రభుత్వ ఆసుపత్రి భవనం సంవత్సర క్రితం ప్రారంభం పూర్తయినప్పటికీ నేటికీ ప్రజలకు అందుబాటులోకి రాకపోవడం వలన గ్రామీణ, పట్టణ ప్రాంత పేద మహిళ గర్భిణీలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తక్షణమే జిల్లా కలెక్టర్ జోక్యం చేసుకొని మాతా శిశు ఆరోగ్య కేంద్రాన్ని నూతన భవనంలోకి మార్చాలని సిపిఐఎం నిజామాబాద్ జిల్లా కమిటీ డిమాండ్ చేస్తున్నది . పాత భవనంలోనే కొనసాగించటం వలన సౌకర్యాలు లేక ప్రసవాలకు వచ్చే పేద గర్భిణీ మహిళలు అని వార్యంగా ప్రవేట్ కార్పోరేట్ ఆసుపత్రిలకు వెళ్లి ఆర్థికంగా అనేక ఇబ్బందులకు గురవుతున్నారు కోట్లాది రూపాయల ప్రజా ధనంతో నిర్మించిన ప్రభుత్వ బిల్లింగ్ నిరుపయోగంగా పడి ఉందని సిపిఎం జిల్లా కార్యదర్శి ఏ రమేష్ బాబు విమర్శించారు . 2018లో ప్రారంభమై 2022 లో భవనం పూర్తి అయిన నేటి వరకు జిల్లా ప్రజా వైద్య సేవల వినియోగానికి అందుబాటులోకి తీసుకురకపోవడం ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనం. సుమారు 40 కోట్ల 50 లక్షలతో నిర్మించిన మాతా శిశు ఆరోగ్య కేంద్రం సంవత్సర కాలంగా నిరుపయోగంగా ఉండటం సిగ్గుచేటు అన్నారు . గ్రామాల నుండి వందలాదిమంది పేద మహిళలు డెలివరీ ప్రభుత్వ ఆసుపత్రికి వస్తున్నారు . ప్రభుత్వ వైద్యం పై నమ్మకం కలిగించాల్సిన బాధ్యత జిల్లా వైద్య అధికారులతో పాటు కలెక్టర్కు ఉంది. అకాల వర్షాల వలన పెరుగుతున్న సీజనల్ జబ్బులు విష జ్వరాలు కరోనా వంటి వాటితో ప్రభుత్వ ఆసుపత్రు లకు సాధారణ ప్రజలు అనేకమంది వస్తున్నారు కొత్తగా కట్టిన బిల్డింగు ఆరోగ్య సేవలకు అందుబాటులోకి రాకపోవడం , ఉన్న బిల్డింగ్ లో సరైన సౌకర్యాలు లేకపోవడం సిబ్బంది మందుల కొరత ఉండడం ఆందోళన కలిగించే అంశం . తక్షణమే మాతా శిశు ఆరోగ్య కేంద్రాన్ని పాత భవనం నుండి కొత్త బిల్లింగ్ లోకి మార్చడంతో పాటు ఖాళీగా ఉన్న సిబ్బంది పోస్టులను భర్తీ చేయాలని సీజనల్ వ్యాధులను అరికట్టే మందులను ప్రజలకు అందుబాటులోకి ఉంచాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాము. ప్రతి నెల వందలాదిమంది హాస్పటల్లో ప్రసవాల కొరకు వస్తా ఉంటే వారికి సరైన సౌకర్యాలను కల్పించాల్సిన బాధ్యత జిల్లా వైద్య అధికారులు, ప్రజా ప్రతినిధులు పై ఉంది. తక్షణమే జిల్లా కలెక్టర్ ప్రజా ప్రతినిధులు జోక్యం చేసుకొని మాత శిశు ఆరోగ్య కేంద్రాన్ని కొత్త భవనంలోకి మార్చాలని, ఖాళీగా ఉన్న డాక్టర్ నర్స్ పోస్టుల భర్తీకి లేనియెడల పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన చేయాల్సి వస్తుందని అన్నారు.

## భూసేకరణ ప్రక్రియను వెంటనే పూర్తి చేయాలి

**కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి**

నిజామాబాద్, జూన్ 18 : జిల్లాలో చేపట్టే రోడ్ల విస్తరణ, ఇతర అభివృద్ధి పనులకు సంబంధించి అనవసర జాప్యానికి తావు లేకుండా భూ సేకరణ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు. ఐడీఓసీ వీసీ కాన్ఫరెన్స్ హాల్ లో రోడ్ల విస్తరణ, రైల్వే పనులు, నీటి పారుదల, జాతీయ రహదారులు, పరిశ్రమల స్థాపన తదితర వాటికి అవసరమైన భూసేకరణపై సంబంధిత అధికారులతో శాఖల వారీగా కలెక్టర్ బుధవారం సమీక్ష నిర్వహించారు. నిర్దేశిత పనుల కోసం అవసరమైన స్థల సేకరణకై ఇప్పటివరకు తీసుకున్న చర్యల గురించి అడిగి తెలుసుకున్నారు. భూసేకరణ ప్రక్రియకు సంబంధించి రైతులతో సంప్రదింపులు జరుపుతూ, నష్టపరిహారం నిర్ణయంలో సానుకూల ధోరణిని అవలంభించాలని సూచించారు. నిబంధనలకు అనుగుణంగా వ్యవహరిస్తూ, భూసేకరణపై పెండింగ్ లో ఉన్న అప్పీల్ లను వేగంగా పరిష్కరించాలని అన్నారు. వారం అనంతరం భూసేకరణపై మళ్ళీ సమీక్ష చేస్తామని, స్పష్టమైన ప్రగతి కనిపించాలని సూచించారు.

# వన మహోత్సవానికి ప్రణాళికాబద్ధంగా కృషి

**కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి**



నిజామాబాద్ కలెక్టరేట్ ప్రజా జ్యోతి జూన్ 19 వన మహోత్సవం కార్యక్రమం కింద నిర్దేశించిన లక్ష్యాలను పూర్తి స్థాయిలో సాధించేందుకు ప్రణాళికాబద్ధంగా కృషి చేయాలని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి అధికారులకు సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో వన మహోత్సవం కార్యక్రమంపై అన్ని శాఖల జిల్లా అధికారులతో కలెక్టర్ బుధవారం అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్, డీ.ఎఫ్.ఓ వికాస్ మీనాలతో కలిసి సమీక్ష నిర్వహించారు. ప్రధానంగా 2025 – 2026 వార్షిక సంవత్సరానికి ఆయా శాఖల వారీగా వన మహోత్సవం కింద నాటాల్సిన మొక్కలకు సంబంధించిన లక్ష్యాలను నిర్దేశించారు. ఆయా శాఖల వారీగా కేటాయించిన లక్ష్యాన్ని పూర్తి స్థాయిలో సాధించేందుకు చొరవ చూపాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. జిల్లా వ్యాప్తంగా 545 గ్రామ పంచాయతీలు, నాలుగు మున్సిపల్ పట్టణాలలో మొక్కలు నాటేందుకు అనువైన ప్రాంతాలను గుర్తించాలన్నారు. వన మహోత్సవంను ప్రాధాన్యత అంశంగా భావిస్తూ, నిర్ణీత గడువు లోపు లక్ష్యం పూర్తి చేసేలా అన్ని ఏర్పాట్లతో సన్నద్ధం అయి ఉండాలన్నారు. మండల ప్రత్యేక అధికారులతో పాటు, సూపర్వైజరీ అధికారులు క్షేత్ర స్థాయి పర్యటనకు వెళ్ళినప్పుడు తప్పనిసరిగా నర్సరీలను, వైకుంఠధామాలు, ప్రభుత్వ కార్యాలయాలను సందర్శించాలని అన్నారు. నాటిన మొక్కల స్థితిగతులను తప్పనిసరిగా పరిశీలన చేయాలని, వన మహోత్సవం అమలు తీరును పకడ్బందీగా పర్యవేక్షించాలన్నారు. నాటిన మొక్కలు ఏ స్థితిలో ఉన్నాయన్నది తెలియజేస్తూ వాస్తవ పరిస్థితులతో కూడిన నివేదికలు సమర్పించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. అటవీ శాఖ అధికారులు ప్రతి గ్రామ పంచాయతీని విధిగా సందర్శించి మొక్కల పెంపకాన్ని పరిశీలించాలన్నారు. ఎక్కడైనా మొక్కలు ఎండిపోయి ఆనవాళ్లు కోల్పోతే, అందుకు గల కారణాలను అన్వేషించాలని, ఆ తప్పిదాలు మళ్ళీ పునరావృతం కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని హితవు పలికారు. చనిపోయిన మొక్కల స్థానంలో కొత్తగా మొక్కలను నాటాలని అన్నారు. గత సంవత్సరం మొక్కలు నాటిన ప్రదేశాలతో పాటు, ప్రస్తుత సంవత్సరంలో మొక్కలు నాటనున్న ప్రాంతాలలో తప్పనిసరిగా వివరాలతో కూడిన బోర్డులను ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. పచ్చదనాన్ని పెంపొందించాలనే బృహత్తర సంకల్పంతో ప్రభుత్వం పెద్ద ఎత్తున నిధులను వెచ్చిస్తూ ఎంతో ప్రతిష్టాత్మకంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నందున, నాటిన ప్రతి మొక్కను సంరక్షించేలా పకడ్బందీ చర్యలు చేపట్టాలని, అప్పుడే వన మహోత్సవం లక్ష్యం సిద్ధిస్తుందని అన్నారు. కేవలం గుంతలు తవ్వి, మొక్కలు నాటి, వాటికి నీటిని అందించడంతోనే సరిపెట్టుకోకుండా, సాసరింగ్, ఫెన్సింగ్, మొక్కలకు సపోర్ట్ కర్రలను అమర్చడం వంటి వాటిపై కూడా దృష్టిని కేంద్రీకరించాలని సూచించారు. మొక్కల పెంపకం కోసం అందుబాటులో ఉన్న అన్ని వనరులు, కాంపోనెంట్ లను సద్వినియోగం చేసుకోవాలని, తద్వారా ఉపాధి హామీ కూలీలకు పని దినాలు ఎక్కువ మొత్తంలో లభించడమే కాకుండా గ్రామ పంచాయతీలకు కూడా ఆదాయం సమకూరుతుందని కలెక్టర్ స్పష్టం చేశారు. బ్లాక్ ప్లాంటేషన్ కు ప్రాధాన్యత ఇవ్వాలని, వచ్చే 2026 లో చేపట్టే వన మహోత్సవం కోసం ఇప్పటి నుండే నర్సరీలలో మొక్కల పెంపకం కోసం అవసరమైన ఏర్పాట్లు చేయాలని, నవంబర్ నెల నాటికి సమగ్ర ప్రణాళికను సిద్ధం చేసుకోవాలని సూచించారు. నిజామాబాద్ నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో కూడా నర్సరీ నిర్వహణ చేపట్టాలని కమిషనర్ దిలీప్ కుమార్ ను ఆదేశించారు. వన మహోత్సవం అమలులో నిర్లక్ష్యానికి తావు లేకుండా అంకిత భావం, సమన్వయంతో పని చేస్తూ నిర్ణీత లక్ష్యాల సాధనకు కృషి చేయాలని కలెక్టర్ అధికారులకు హితవు పలికారు. సమీక్షా సమావేశంలో డీఆర్డీఓ సాయాగౌడ్, అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# పేదలకు బియ్యం పంపిణీ

కమ్మర్ పల్లి జూన్ 18,ప్రజా జ్యోతి. కమ్మర్పల్లి మండల ఐకెపి ఎపిఎమ్ కుంట గంగాధర్ పుట్టిన రోజు వేడుకలను బుధవారం స్థానిక సిబ్బందితో కలిపి వినూత్నంగా నిర్వహించారు. పుట్టినరోజు సందర్భంగా కేకులు ఆర్భాటాలకు వృధా ఖర్చులు చేయకుండా పలువురు పేదలకు బియ్యం పప్పులు, పండ్లు తోపాటు పలు నిత్యవసర వస్తువులను అందజేశారు. గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ సెర్ప్ రాష్ట్ర ముఖ్య కార్యనిర్వహణ అధికారి దివ్య దేవరాజన్ ఐఏఎస్ సూచనల మేరకు పుట్టినరోజులు, సంబరాలకు వృధా ఖర్చులు చేయకుండా సంబంధిత డబ్బును వీలైనంతలో పేదలకు సహాయపడే రీతిగా చేయాలన్న భావజాలం ప్రకారం ఈ కార్యక్రమాన్ని స్థానిక సిబ్బంది నిర్వహించారు. ఈనెల 16వ తేదీన సెర్ప్ సంస్థ ఏర్పడి 25 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా సర్ఫ్ సీఈఓ ని కలవడానికి వెళ్ళినప్పుడు బోకే లకు బదులు 1,016 రూపాయలను డిచ్పల్లి లో ఉన్న మానవతా సదన్ అనాధ శరణాలయానికి పంపి సంబంధిత రసీదును సీఈఓ గారికి అందజేసినట్లు ఏపిఎం గంగాధర్ వెల్లడించారు.ఈ అంశం ప్రచారం కోసం కాకపోయినా ఆదర్శంగా నిలిచి పలువురు పేదలకు ఎంతో కొంత మేలు జరగాలన్న ఉద్దేశంతోనే వెల్లడిస్తున్నట్లుగా పేర్కొన్నారు.ఈ



కార్యక్రమంలో సీనియర్ సిసి భలే రావు రవికుమార్, డిఎంజి జనార్ధన్, సిసి లు శ్రీనివాస్, నవీన్ కుమార్ భాగ్యలక్ష్మి , పీరియ అలేఖ్య, మహిళా సమాఖ్య ప్రతినిధులు వివోఏలు పాల్గొన్నారు.

## పాఠశాల పరిశుభ్రత పారిశుధ్యం పై ఒక రోజు శిక్షణ

కమ్మర్ పల్లి జూన్ 18,ప్రజా జ్యోతి. పాఠశాలలో పరిశుభ్రత మరియు పారిశుధ్యం కొరకు పనిచేస్తున్న స్కావెంజర్ లకు వారు పాఠశాలల్లో ఏ విధంగా పనిచేయాలో తెలుపుతూ వారి విధులు బాధ్యతలు గురించి మండల స్థాయిలో ఒక రోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి ఆంధ్రయ్య మాట్లాడుతూ పాఠశాలకు ఉపాధ్యాయులు ఎంత అవసరమో పారిశుధ్య కార్మికుల సేవలు అంతకన్నా ఎక్కువ అవసరమని తెలిపారు.స్కావెంజర్స్ లేకపోతే పాఠశాల ఆవరణ లు గానీ,తరగతి గదులు గానీ శుభ్రంగా ఉండవని వారి యొక్క అవసరాన్ని తెలియచేయడం జరిగింది.శిక్షణ కార్యక్రమంలో విన్న అన్ని విషయాలను పాటిస్తూ విద్యార్థులు మరియు ఉపాధ్యాయులు ఆహ్లాదకరమైన వాతావరణంలో బోధనా



భ్యాసన జరిగేలా చూడాల్సిన బాధ్యత స్కావెంజర్స్ పై ఉందని తెలిపారు.ఈ కార్యక్రమంలోభాగంగా మండలం నుండి శిక్షణ పొందిన కోనపూర్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయుడు రామకృష్ణ మండలంలోని అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు ,పారిశుధ్య కార్మికులకు దీనిపై అవగాహనా కల్పించడం జరిగింది. ఇట్టి కార్యక్రమం లో ప్రధానోపాధ్యాయులు, (స్కావెంజర్స్) మరియు CRP లు పాల్గొన్నారు.

## నేడు, రేపు రెవిన్యూ సదస్సు అప్లికేషన్ ల స్వీకరణ

కమ్మర్ పల్లి జూన్ 18.ప్రజా జ్యోతి కమ్మర్ పల్లి మండల కేంద్రంలో నేడు, రేపు రైతు వేదిక భవనం లో రెవిన్యూ సదస్సు లో భాగంగా అన్ని గ్రామల కు సంబందించిన అప్లికేషన్ స్వికరిస్తామని తహసీల్దార్ ప్రసాద్, ఆర్ ఐ శరత్ కుమార్ లు తెలిపారు.దీనిని మండలం లోని అన్ని గ్రామాల ప్రజలు వినియో గించు కోవాలన్నారు.



## ఇరవై సంవత్సరాల కల నేరవేరిన వేళా

బాల్కొండ ఆర్ సి జూన్ 18 ప్రజా జ్యోతి నిజామాబాద్ జిల్లాభీంగల్ మండల్, చెంగల్ గ్రామంలో 'బైపాస్ బీటీ రోడ్ పనులు' బుధవారం ప్రారంభించారు,ఈ రోడ్డు "చెంగల్ గ్రామ ప్రజల ఇరవై సంవత్సరాల కల" కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఈ రోడ్డు నిర్మించడం ద్వారా చెంగల్ గ్రామ ప్రజల కల నెరవేరిందని గ్రామప్రజాలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.ఈ బైపాస్ రోడ్ నిర్మాణానికి ఎంతో కృషిచేసి మంత్రులతో అధికారులతో మాట్లాడి ఈ రోడ్డును శాంక్షన్ చేయించిన గౌరవ శ్రీ "ముత్యాల సునీల్ కుమార్" గారికి చెంగల్ గ్రామ ప్రజలు ఎల్లపుడు రుణపడి ఉంటామని ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మార్కెట్ కమిటీ డైరెక్టర్ నరసాపురం.జీవన్,కాంగ్రెస్ పార్టీ మండల ట్రెజరర్ దుమల.రాజు, గ్రామ శాఖ అధ్యక్షుడు నూతుల.రమేష్, యూత్ ప్రెసిడెంట్ ఆర్మూర్ రవి, సీనియర్ నాయకులు వసంత్ రెడ్డి, అడపా రాజేశ్వర్, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.



## భీంగల్ ప్రభుత్వ కళాలల్లో చేరాలని ప్రచారం

బాల్కొండ ఆర్ సి జూన్ 18 ప్రజా జ్యోతి నిజామాబాద్ జిల్లా భీంగల్ మండలంలోప్రభుత్వ కళాలల్లో చేరరాలని ప్రభుత్వ జూనియర్ కళాశాల భీంగల్ అధ్యాపకులు బెజ్జోర ముచుకుర్ గ్రామాల్లోని స్కూల్ లకు తిరిగి ప్రభుత్వ కళాశాలలో చేరాలని ప్రచారం చేశారు ఉచిత విద్య తో పాటు ఉచిత పాఠ్య పుస్తకాలు పంపిణీ ఉంటుందని అదేవిధంగా స్కాలర్షిప్ సౌకర్యం కూడా కలదు అని ప్రిన్సిపాల్ జైపాల్ రెడ్డి తెలియజేశారుశ్రీనివాస్ జయనంద్ జాన్ గోవర్ధన్ క్రాంతి పాల్గొన్నారు

## ఫిర్యాదులు వస్తే చర్యలు తప్పవు

### మున్సిపల్ కమిషనర్ దిలీప్

నిజామాబాద్ అర్బన్, ప్రజాజ్యోతి, జూన్ 18 :నిజామాబాద్ నగరంలోనిమారుతి నగర్, ఓల్డ్ హౌసింగ్ బోర్డు , గాజుల్పేట్, యెల్లమ్మగుట్ట, కంటేశ్వర్, పేయింటర్ కాలనీ ఇతర నగరంలోని కీలక ప్రదేశాలను మున్సిపల్ కమిషనర్ దిలీప్ కుమార్ పరిశీలించారు. పరిశుభ్రతను కాపాడుకోవాలని పౌరులు ఫిర్యాదులకు అవకాశం లేకుండా చూసుకోవాలని కమిషనర్ దిలీప్ కుమార్ అన్ని పారిశుధ్య సిబ్బందిని ఆదేశించారు.



# కలెక్టర్ ను కలిసిన అర్బన్ ఎమ్మెల్యే

నిజామాబాద్ కలెక్టరేట్, ప్రజాజ్యోతి, జూన్ 18 : జిల్లా కలెక్టర్ గా బాధ్యతలు చేపట్టిన టి. వినయ్ కృష్ణ రెడ్డిని నిజామాబాద్ అర్బన్ అర్బన్ శాసనసభ్యులు ధన్ పాల్ సూర్యనారాయణ కలెక్టర్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా పుష్పగుచ్ఛాన్ని అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా స్థితిగతులపై చర్చిస్తూ నిజామాబాద్ అర్బన్ నగరం అభివృద్ధిపైన ప్రత్యేక ద్రుష్టి సరించాలని కలెక్టర్ కు విజ్ఞప్తి చేసినట్లు ఎమ్మెల్యే తెలియజేసారు. జిల్లా అభివృద్ధి కార్యక్రమాలకు పార్టీలకు అతీతంగా తన సహాయాసహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని ఎమ్మెల్యే తెలియజేసారు.ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు నాగోళ్ళ లక్ష్మి నారాయణ, ప్రభాకర్, ఆనంద్, పవన్ ముందడ, మరవర్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



# అమిత్ షా సభను విజయవంతం చేయాలి

### బిజెపి జిల్లా అధ్యక్షులు దినేష్




నిజామాబాద్ అర్బన్, ప్రజాజ్యోతి, జూన్ 18 :భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యాలయంలో కిసాన్ మోర్చ జిల్లా కార్యవర్గ సమావేశం బుధవారం పార్టీ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా నిజామాబాద్ జిల్లా అధ్యక్షులు దినేష్ పటేల్ కులాచారి హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు దినేష్ పటేల్ కులాచారి మాట్లాడుతూ నిజామాబాద్ పసుపు రైతులకు నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు అరవింద్ ధర్మపురి ఎన్నికలలో ఇచ్చిన వాగ్దానం మేరకు పసుపు బోర్డు ఏర్పాటు చేయడం జరిగింది. పసుపు బోర్డు ఏర్పాటు చేయడమే కాకుండా పసుపు బోర్డుకు జాతీయ చైర్మన్ ని కూడా మన నిజామాబాద్ జిల్లా రైతు కుటుంబానికి చెందిన పల్లె గంగారెడ్డి చైర్మన్ గా నియమించారు. అంతేకాకుండా పసుపు బోర్డు కేంద్ర కార్యాలయాన్ని కూడా మన నిజామాబాద్ జిల్లాలో ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కేంద్ర కార్యాలయాన్ని ఈనెల చివరిన కేంద్ర హోంశాఖ మాత్యులు అమిత్ షా ప్రారంభించడం జరుగుతుంది. కావున నిజామాబాద్ జిల్లా రైతులు, ప్రజలు పెద్ద ఎత్తున పసుపు బోర్డు కేంద్ర కార్యాలయ ప్రారంభోత్సవంలో పాల్గొని మన నిజామాబాద్ జిల్లాకు పసుపు బోర్డు ఏర్పాటుచేసి, కేంద్ర కార్యాలయాన్ని కూడా నిజామాబాద్ జిల్లాలో కేటాయించేందుకు భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రారంభోత్సవానికి విచ్చేస్తున్నటువంటి అమిత్ షా కు కృతజ్ఞతలు, ధన్యవాదాలు తెలిపేందుకు రైతులు, ప్రజలు పెద్ద ఎత్తున విచ్చేసి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

## విద్యార్థుల మధ్య పుట్టిన రోజు వేడుకలు

పిఆర్టీయు తెలంగాణ జిల్లా అధ్యక్షులు కృపాల్ సింగ్.నిజామాబాద్ అర్బన్, ప్రజాజ్యోతి, జూన్ 18 :ఉపాధ్యాయుడిగా విద్యార్థులకు పాఠాలు చెబుతూ, సమాజ సేవలో భాగమై రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత పి ఆర్ టీ యు తెలంగాణ జిల్లా అధ్యక్షులు కృపాల్ సింగ్ తను చిన్నప్పుడు చదువుకున్న పాఠశాలను ఎంపిక చేసుకుని ప్రస్తుతం పాఠశాలలో చదువుతున్న చిన్నారుల మధ్య ఘనంగా జన్మదిన వేడుకలు జరుపుకున్నారు.జన్మదినం పురస్కరించుకొని విద్యార్థులకు నోట్‌బుక్స్, స్కూల్‌బ్యాగులు, పరీక్ష ప్యాడ్లు, పెన్నులు, జియోమెట్రీ బాక్సులు పంపిణీ చేసారు. ఈ సందర్భంగా కృపాల్ సింగ్ మాట్లాడుతూ చదువుతో చిన్నారుల భవిష్యత్తు గొప్పగా ఉంటుందని, కావున నిత్య సాధన చేయాలని డబ్బు అనుభూతిని మాత్రమే ఇస్తుందని కానీ పేదరికం అనుభవాన్ని, విద్యని ఇస్తుందని పిల్లలు చదువుతో పాటు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని కోరారు. మనం ఎక్కడ పుట్టాం ముఖ్యం కాదు – భవిష్యత్తులో మనం ఉన్నత శిఖరాలకు చేరమనేది ముఖ్యం అని కొనియాడారు. చదువుకు పేదరికం అడ్డుకాకూడదని పేదరికం వినయం, విద్య బ్రతకడం నేర్పుతుందని తెలిపారు. అనంతరం ప్రభుత్వ బ్రహ్మపురి, ప్రభుత్వ బర్కత్‌పురా పాఠశాలలో విద్యార్థులకు పసందైన





భోజనం పెట్టీ ఆటపాటలతో బహుమతులు అందించి ఆనందంగా గడిపారు

## ఎం.ఆర్.పి.ఎస్ 31వ ఆవిర్భావ దినోత్సవం

బాల్కొండ ఆర్ సి జూన్ 18 ప్రజా జ్యోతినిజామాబాద్ జిల్లా..బాల్కొండ నియోజకవర్గం..మెండోరా మండల కేంద్రం..మాదిగ కుల సంఘ భవనం.. ఎం.ఆర్.పి.ఎస్ 31వ ఆవిర్భావ దినోత్సవాన్ని మండలంలోని ప్రతి గ్రామగ్రామాన ఘనంగా నిర్వహించాలిగ్రామగ్రామాన జెండా దిమ్మెలు నిర్మించి జెండా ఎగరవెయ్యాలిపద్మశ్రీ మంద కృష్ణ మాదిగ నాయకత్వాన్ని బలపర్చాలి యడవెల్లి అజయ్ మాదిగనిజామాబాద్ జిల్లా కో ఇంచార్జి ఎంఎస్ఎఫ్ ఓ యు నాయకులుఈ రోజు మెండోరా మండల కేంద్రంలో మెండోరా మండల ఎం.ఆర్.పి.ఎస్ ముఖ్య నాయకులు సమావేశం మెండోరా మండల అధ్యక్షులు మాకురి మహేష్ మాదిగ అధ్యక్షతన మెండోరా మండల మాదిగ కుల సంఘ భవనంలో జరిగింది.ఈ సమావేశానికి ఎం.ఆర్.పి.ఎస్ జిల్లా కో ఇంచార్జి యడవెల్లి అజయ్ మాదిగ ముఖ్య అతిథిగా, ఎం.ఆర్.పి.ఎస్ నిజామాబాద్ జిల్లా అధ్యక్షులు కనక ప్రమోద్ మాదిగ విశిష్ట అతిథిగా హాజరవ్వడం జరిగింది.ఈ సమావేశంలో యడవెల్లి అజయ్ మాదిగ మాట్లాడుతూ " మెండోరా మండల కేంద్రంలో, గ్రామంలో ఎం.ఆర్.పి.ఎస్ జెండా దిమ్మెల నిర్మాణం చేపట్టి, అలాగే గ్రామ మండల కమిటీలు లేని దగ్గర గ్రామ, మండల కమిటీలు వేసుకొని,



జెండా దిమ్మెల మీద మాదిగల అస్తిత్వ జెండా అయిన ఎం.ఆర్.పి.ఎస్ జెండాను జూలై 7 నాడు ఎగరవేసి మాదిగల చైతన్యాన్ని ప్రదర్శించాలని పిలుపునివ్వడం జరిగింది.కనక ప్రమోద్ మాదిగ మాట్లాడుతూ " 30 ఏండ్ల మాదిగల ఉద్యమ చరిత్రను నెమరవేసుకొని ఉద్యమ నాయకుడు మంద కృష్ణ మాదిగ కి అండగా నిలబడి మాదిగ అస్తిత్వాన్ని కమ్మర్ పల్లి మండలంలోని అన్ని గ్రామాలలో చాటాలని పిలుపునివ్వడం జరిగింది. మాదిగలు మాదిగల కోసమే కాకుండా సబ్బండ కులాల కోసం పోరాటం చేసిన చరిత్ర ఉందని, ఈ చరిత్రను నిర్మించింది పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ అని తెలియచేయడం జరిగింది.ఈ సమావేశంలో ఎం.ఆర్.పి.ఎస్ మండల ఉపాధ్యక్షులు గుంటి నిశాంత్ మాదిగ, దుమ్మల శేఖర్, శ్రీదీప్, ఎం.ఆర్.పి.ఎస్ మండల ముఖ్య నాయకులు మకురి ముత్తెన్న, రవీందర్, రిషి, సాయన్న, యోనం , బావయ్య, శేఖర్, రాజన్న, మండల మాదిగ కుల పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టులకు ఇండ్లు, ఇళ్ల స్థలాలు ఇవ్వాలి

## టీడబ్ల్యూజేఎఫ్ కలెక్టర్ కు వినతి

నిజామాబాద్ అర్బన్, ప్రజాజ్యోతి, జూన్ 18 :జిల్లా వ్యాప్తంగా ఉన్న జర్నలిస్టులకు ఇండ్లు, ఇండ్ల స్థలాలు ఇవ్వాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ (టిడబ్ల్యూజెఎఫ్) ప్రతినిధులు కలెక్టర్ టీ వినయ్ కృష్ణ రెడ్డిని కోరారు. జిల్లా కలెక్టర్ గా ఇటీవల బాధ్యతలు స్వీకరించగా బుధవారం టి డబ్ల్యూ జె ఎఫ్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఆయనను కలిసి పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. జిల్లా కేంద్రంలోని జర్నలిస్టులు సుదీర్ఘకాలంగా ఎదుర్కొంటున్న ఇండ్లు, ఇళ్ల స్థలాల అంశంపై జర్నలిస్ట్ నాయకులు కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా టీ డబ్ల్యూ జె ఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఏం భాస్కర్ ఏ రామచందర్ రెడ్డి మాట్లాడుతూ.. జిల్లాలోని ఆయా మండలాలు, జిల్లా కేంద్రంలో జర్నలిస్టులు సుదీర్ఘకాలంగా ఇండ్లు, ఇళ్లస్థలాల కోసం ఎదురుచూస్తున్నారని తెలిపారు. చాలీచాలని వేతనాలతో బతికీడుస్తున్న జర్నలిస్టులకు... అద్దెలు ఆర్థిక భారంగా మారుతున్నాయని వివరించారు. జర్నలిస్టుల కోసం గతంలో గుండారం శివారులో స్థల పరిశీలన జరిగినా.. ఇప్పటివరకు ఎలాంటి పురోగతి లేదని వాపోయారు. ఈ అంశంపై కలెక్టర్ టీ వినయ్ కృష్ణరెడ్డి సానుకూలంగా స్పందించారు. ఇళ్ల స్థలాలు ఇచ్చేందుకు తన వంతుగా కృషి చేస్తానని హామీనిచ్చారు. ఇళ్ల స్థలాల పంపిణీలో సాంకేతిక, రాజకీయ సమస్యలు లేకుండా పరిష్కారం లభించేలా చొరవ చూపుతానన్నారు. కార్యక్రమంలో టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కె వెంకటేశ్, రాష్ట్ర కమిటీ సభ్యులు అనిత, పరమేశ్వర్, ప్రతినిధులు మధు, రాజు, నరేష్, వినీష్ తదితరులు పాల్గొన్నారు.





## ఆర్ఎంపి పై దాడి కుట్రలో భాగమే

### ఆర్ఎంపి, పిఎంపిల నాయకుల వెల్లడి

నిజామాబాద్ అర్బన్, ప్రజాజ్యోతి, జూన్ 18 : తమ డిమాండ్ల సాధన కోసం చేపట్టిన ర్యాలీలో జరిగిన దాడి సంఘటన కుట్రలో భాగమేనని ఆర్.ఎం.పి,పి.ఎం.పి ల నాయకులు ఆరోపించారు. బుధవారం నిజామాబాద్ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఈనెల 16వ తేదీన శాంతియుతంగా నిర్వహిస్తున్నా ర్యాలీలో జరిగిన సంఘటన తమకు ఆందోళన కలిగించింది అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో పేర్కొన్న విధంగా 429 జీవో ప్రకారం గ్రామీణ వైద్యులకు శిక్షణ కల్పించి వైద్యులుగా గుర్తించాలని డిమాండ్ చేశారు. గ్రామీణ ప్రాంతాలలో ఆర్ఎంపీ పి ఏం పిలపై జరుగుతున్న దాడులను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. తమలోని ఐక్యతను చూసి ఒర్వలేని కొందరు శాంతియుతంగా చేస్తున్నా ర్యాలీని భగ్నం చేసేందుకు కుట్రపూరితంగా కొందరు నాయకులు మహిళను రెచ్చగొట్టి తమ పైకి ఉసిగొల్పారని ఆరోపించారు. డిచ్ పల్లి మండల కేంద్రంలో ఆర్ఎంపీ వైద్యుడుగా కొనసాగుతున్న అశోక్ పై మహిళ దాడి చేయడం హేయమైన చర్యని తాము ఈ సంఘటనను తీవ్రంగా ఖండిస్తున్నట్లు పేర్కొన్నారు. తామంతా డాక్టర్ అశోక్ కు మద్దతుగా జిల్లా సీపీకి ఫిర్యాదు చేసినట్లు వెల్లడించారు. ఈ విలేకరుల సమావేశంలో బోధన్ ఆర్ఎంపీ, పిఎంపిల అధ్యక్షులు రాజా గోపాల్ చారి, ఆర్మూర్ శ్రీనివాస్, చందు, సాయిలు, ఖలీల్,అజార్, మోస్రా గంగారెడ్డి, బొద్దుల మోహన్, తదితరులు పాల్గొన్నారు.



## భీమ్ ఆర్మీ కార్యాలయం ప్రారంభం

నిజామాబాద్ అర్బన్, ప్రజాజ్యోతి, జూన్ 18 :నిజామాబాద్ జిల్లాలో రాష్ట్ర అధ్యక్షులు వనం మహేందర్ ఆదేశాల మేరకు నిజామాబాదు జిల్లాలో భీమ్ ఆర్మీ కార్యాలయం తెరిచారు. ఈ కార్యక్రమం భీమ్ ఆర్మీ జిల్లా అధ్యక్షులు అజయ్ మదాలే ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. అలాగే జిల్లాలో ప్రధాన కార్యదర్శి గా డొక్క రంజిత్ ని నియమిస్తూ వారికి భాధ్యతలు అప్పగించడం జరిగింది. ఈ కార్యక్రమంలో టీజీవో నిజామాబాద్ జిల్లా అధ్యక్షులు అలుక కిషన్ ముఖ్య అతిధిగా పాల్గొని అంబేద్కర్ ఆలోచన విధానంను వివరించారు. బి ఎస్ ఐ రాష్ట ఉపాధ్యక్షులు అశోక్ భాగ్యవన్, వినయ్, దయానంద్ సాలోంకే, సాయి శ్యామ్, దావలాత్ చక్రి, షైక్ హుస్సేన్, శేఖర్, రామ్, శీను, నగర అధ్యక్షులు విజయ్, మేరాజ్, అనిల్, సాయినాథ్, నర్సింగ్, ఓం, జుబైర్, విక్కి, దీపక్ తదితరులు పాల్గొన్నారు..




## అంగన్వాడీలో సాముహిక అక్షర అభ్యాసం

ప్రజా జ్యోతి జుక్కల్ ప్రతినిది జూన్ 18పెద్ద కొడపగల్ మండల కేంద్రంలోని అంగన్వాడీ కేంద్రాములో సూపర్వైజర్ నసిన అధ్వర్యంలో సాముహిక అక్షర అభ్యాసం నిర్వహించిచారు. అంగన్వాడీ కేంద్రములో సాముహిక అక్షర అభ్యాసంలో భాగంగా తల్లితండ్రులకు ఆవగాహన కల్పించారు.పూర్వ ప్రాథమిక విద్య అవశ్యకత, పిల్లల పట్ల తీసుకోవలసిన జాగ్రత్తల గురించి వివరించారు.ప్రైవేటు స్కూల్ కు ధీటుగా అంగన్వాడి కేంద్రాలలో ప్రీస్కూల్ కార్యక్రమాలు నిర్వహించం జరుగుతుందని,పిల్లలను అంగన్వాడి కేంద్రాలలో నమోదు చేయాలని తల్లులకు అవగాహన కల్పించడం జరిగింది.అంగన్వాడి కేంద్రాలను బలోపేతం చేసే దిశగా ప్రభుత్వం కృషి చేస్తుంది అన్నారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు విజయ, పద్మ, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గోన్నారు.



## మంత్రి వివేక్ వెంకటస్వామి ని కలిసిన ఎంపీ సురేష్ షెట్కర్

కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి జూన్ 18.తెలంగాణ రాష్ట్ర కార్మిక శాఖ మంత్రిగా పదవి బాధ్యతలు చేపట్టిన వివేక్ వెంకటస్వామి ని రాష్ట్ర సెక్రటేరియట్ లో కలిసి బుధవారం సత్కరించారు. ఆయన రాష్ట్రానికి కార్మిక శాఖ మంత్రిగా మరిన్ని సేవలు అందించి, భవిష్యత్తులో మరిన్ని అత్యున్నత పదవులు పొందాలని ఆకాంక్షిస్తూ అభినందించారు. ఈ కార్యక్రమంలో కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కైలాస్ శ్రీనివాస్ , కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



## ఉపాధి హామీ పై టెక్నికల్ పాయింట్ల పైన శిక్షణ తరగతులు

కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి జూన్ 18.కామారెడ్డి జిల్లా బిబిపేట మండల కేంద్రంలోనీ ఉపాధి హామీ క్రింద టెక్నికల్ పాయింట్ల పైన క్యూ సి ఆబ్జెక్షన్స్ సామాజిక తనిఖీ యొక్క అభిషేకం మొబైల్ ఆఫ్ ధర చేసే విధానము ఫామ్ /ఫిష్ పాండ్లు కొత్తగా ప్రవేశపెట్టిన విధి విధానాలు పై ఒక్కరోజు శిక్షణ కార్యక్రమం ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమానికి వామన్ రావు ఏపీ డి కామారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. అలాగే రాధిక బిక్నూర్ ఈసీ ట్రైనింగ్ ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఏపీవో ఈసీ టెక్నికల్ అసిస్టెంట్లు పంచాయతీ కార్యదర్శులు ఫీల్డ్ అసిస్టెంట్లు మెట్లు అన్ని గ్రామాల నుండి హాజరంగ్ కావడం హాజరైనారు. ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు.




## కార్మిక వర్గ పోరాటాల బలోపేతం కోసమే టియుసిఐ మహాసభలు

టియుసిఐ జిల్లా సభలు జయప్రదం చేయండి సిపిఐ ఎంఎల్ మాస్ లైన్. కామారెడ్డి. జిల్లా నాయకులు. బి. కిషోర్ వెల్లడ విప్లవ కార్మిక వర్గ పోరాటాల బలోపేతం కోసమే సిరికొండలో టియుసిఐ మహాసభలు అనికామారెడ్డి టౌన్ ప్రజా జ్యోతి న్యూస్ జూన్ 18:కామారెడ్డి సిరికొండలో జరిగే టియుసిఐ జిల్లా సభలను జయప్రదం చేయాలని. సిపిఐ ఎంఎల్ మాస్ లైన్. కామారెడ్డి. జిల్లా నాయకుడలు. బి. కిషోర్ మాట్లాడుతు దేశంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం పూర్తిగా కార్మిక వ్యతిరేక చర్యలను తీసుకుంటుందన్నారు. ప్రధాని మోడీ సంపన్నులకే సర్వం దోచిపెడుతున్నారన్నారు. శ్రమజీవులైన కార్మిక వర్గాన్ని పూర్తిగా అన్యాయం చేస్తూ రోడ్డుమీదికి నేడుతున్నారన్నారు. ఎన్నో పోరాటాలతో సాధించకుండా కార్మిక చట్టాలను ఒక్క కలంపుటితో రద్దుచేసి కార్మికుల పొట్ట కొడుతున్నారు అన్నారు. వారికి హక్కులు లేకుండా చేసే కుట్రకు పూనుకున్నారని. కార్మికుల సంక్షేమం మరిచి ఓన్లీ కోటీశ్వరులకి సర్వం అన్నట్లుగా వివరిస్తున్నారు. ఈ విషయం పరిస్థితులలో కార్మిక వర్గం ఐక్యం కావలసిన అవసరం ఉందన్నారు. అందులో భాగంగానే కార్మిక వర్గ ఐక్యత కోసం టి యు సి ఐ పనిచేస్తుందన్నారు. సిరికొండలో జరిగే జిల్లా మహాసభల్లో చేపట్టిన కార్మిక పోరాటాలు సమీక్షించుకొని , చేపట్టబోయే భవిష్యత్తు కార్మిక పోరాటాలను రూపొందించుకొని కొత్త కార్యవర్గం ఎంచు కోని నూతన ఉత్సహాముతో టియుసిఐ బలోపేతంకు కృషి చేస్తుందన్నారు. బలమైన ఐక్య విప్లవ పోరాటాలే కార్మికుల బ్రతుకుల్లో వెలుగు నింపగలుగుతుంది అన్నారు. టియుసిఐ జిల్లా మహాసభలు విజయవంతం కోసం కార్మికులు, కర్శకులు,విద్యార్థు, మేధావులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్. కామారెడ్డి జిల్లా నాయకులు యస్. కిషోర్. సురేష్.ప్రకాష్ మండల నాయకులు గోపాల్.రాజు. వెంకన్న. మురళీ.సాయిబాబా. పాల్గొన్నారు.

# త్వరగా రెవెన్యూ దరఖాస్తులను పరిష్కరించాలి

## బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి



ప్రజా జ్యోతి జుక్కల్ ప్రతినిది జూన్ 18 రెవెన్యూ సదస్సులో వచ్చిన ప్రతి దరఖాస్తును పరిశీలించి రైతులకు న్యాయం చేయాలని బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి అన్నారు.మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయంను అకస్మాత్తుగా తనిఖీ చేశారు. రెవెన్యూ సదస్సులో వచ్చిన దరఖాస్తులను ఏ విధంగా పరిశీలిస్తునరో అడిగి తెలుసుకున్నారు.అదేవిదంగా సదస్సులో వచ్చిన బాబుల్ గావ్, బూర్గుపల్లి, కాటేపల్లి గ్రామాల్లో వచ్చిన దరఖాస్తులను తీసుకున్న పై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆలా కాకుండా ప్రతి ఒక్క రైతు దగ్గర నుంచి దరఖాస్తులు తీసుకోవాలి సూచించారు.రెండు నెలల్లో రైతుల సమస్యలను పరిష్కరించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.అధికారులు సమయపాలన పాటించి ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ దశరథ్, నాయబ్ తహసీల్దార్ రవి కాంత్, తహసీల్దార్ కార్యాలయ సిబ్బంది పాలొగొన్నారు

# పాంపాండ్, పిష్ పాండ్ పై రైతులకు అవగాహన కల్పించాలి

## క్వాలిటీ కంట్రోల్ అధికారి విప్లవ్ కుమార్



ప్రజా జ్యోతి జుక్కల్ ప్రతినిది జూన్ 18 జాతీయ ఉపాధి హామీ పథకంలో పాంపాండ్, పిష్ పాండ్ పై రైతులకు అవగాహన కల్పించాలని క్వాలిటీ కంట్రోల్ అధికారి విప్లవ్ కుమార్ అన్నారు. పెద్ద కొడపగల్ మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శిలకు, ఉపాధి హామీ సిబ్బందికి ఉపాధి హామీ పనులపై అవగాహన కల్పించారు. ఉపాధి హామీ పథకం లో క్షేత్ర స్థాయిలో కొలతలు, పని వివరాలను పరిశీలించి కూలి చెల్లించాలని అదేశించారు. అదేవిధంగా జాతీయ ఉపాధి హామీ పథకంలో పాంపాండ్స్, షిప్ పాండ్స్ కొలతల ప్రకారం నిర్మించుకునే పనుల పై రైతులకు అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు. ఉపాధి హామీ సిబ్బందితో మాట్లాడుతూ పలు విషయాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ లక్ష్మీకాంత్ రెడ్డి, ఉపాధి హామీ ఏపీఓ సుదర్శన్, పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి సిబ్బంది పాల్గొన్నారు.

# నాణ్యమైన విద్య,భోజనం అందించాలి

## మండల విద్యాధికారి ప్రవీణ్ కుమార్



ప్రజా జ్యోతి జుక్కల్ ప్రతినిది జూన్ 18 విద్యార్థులకు నాణ్యమైన భోజనం, విద్య అందించాలని మండల విద్యా అధికారి ప్రవీణ్ కుమార్ అన్నారు. పెద్ద కొడపగల్ మండలములోని బేగంపూర్,వడ్లం ప్రభుత్వ పాఠశాలను అకస్మాత్తుగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ ...విద్యార్థులకు రుచికరమైన భోజనం స్వచ్ఛమైన తాగునీరు అందించాలని రోజువారీగా మెనూ ప్రకారం పిల్లలకు భోజనం పెట్టాలని ఆదేశించారు.ప్రతి రోజు పాఠశాలలో భోజనం ఏ విధంగా ఉంటుందని విద్యార్థుల అడిగి తెలుసుకున్నారు. ఉపాధ్యాయులు సమయం పాలన పాటించాలని అదేశించారు.విద్యార్థులకు మెరుగైన విద్యను అందించాలని ప్రభుత్వ పాఠశాలకు వచ్చేది పేద విద్యార్థులే కాబట్టి అటువంటి విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని ఉపాధ్యాయులకు సూచించారు.కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, ప్రత్యూష, బాలాజీ,విద్యార్థులు పాల్గొన్నారు.

# ఉర్దూ పాఠశాలలో పుస్తకాలు, దుస్తులు పంపిణీ



ప్రజా జ్యోతి జుక్కల్ ప్రతినిది జూన్ 18పెద్ద కొడపగల్ మండలంలోని ప్రాథమిక పాఠశాల ఉర్దూ మీడియం లో ఇన్చార్జి ఉపాధ్యాయులు రుక్సానా అంజుమ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు మహేందర్ రెడ్డి చేతుల మీదుగా పుస్తకాలు మరియు పాఠశాల యూనిఫామ్ దుస్తులు పంపిణీ చేశారు ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మహేందర్ రెడ్డి మాట్లాడుతూ .....పేద విద్యార్థులకు ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా మెరుగైన విద్యను అందించాలని గుణాత్మకమైన విద్యను అందించి విద్యాభివృద్ధికి తోడ్పడాలని, పిల్లలకు పౌష్టికమైన ఆహారం అందించాలని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెంచి నాణ్యమైన విద్యను అందించేలా కృషి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు చిప్ప మోహన్ ,బస్వరాజ్ దేశాయ్, డాక్టర్ సంజీవ్ కుమార్, కల్లూరి పండరి, మాజీ కో ఆప్షన్ జాఫర్ షా, ఉర్దూ స్కూల్ చైర్మన్ ఎండి యాకూబ్ తల్లిదండ్రులు ఎండి మైనుద్దీన్, ఎండి ఖాజా , సయ్యద్ అతిక్ తదితరులు పాల్గొన్నారు.



# జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో చోరీ ఘటనలు

## * బాత్రూమ్ తలుపులు ఎత్తుకెళ్లిన దుండగులు



రాజంపేట జూన్ 18 (ప్రజా జ్యోతి)రాజంపేట మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో వరుస చోరీ ఘటనలు కలకలం సృష్టిస్తున్నాయి. కొద్ది రోజుల క్రితం ఒక బాత్రూమ్ తలుపును ఉక్కులతో సహా అర్ధరాత్రి పీకేసి తీసుకెళ్లిన దుండగులు, నిన్న మరో బాత్రూమ్ తలుపును కూడా ఇదే తరహాలో ఎత్తుకెళ్లారు. ఈ ఘటనల వల్ల పాఠశాలలో విద్యార్థులు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఈ సంఘటనపై స్పందిస్తూ, గ్రామస్థులకు విజ్ఞప్తి చేశారు. "ఎవరైనా ఈ తలుపులు తీసుకెళ్లిన వారి ఆచూకీ గురించి సమాచారం తెలిసిన వెంటనే పాఠశాల యాజమాన్యానికి లేదా స్థానిక పోలీస్ స్టేషన్‌కు తెలియజేయాలని కోరుతున్నాము. తీసుకెళ్లిన తలుపులను తిరిగి పాఠశాలకు అందించేందుకు సహకరించండి" అని వారు పేర్కొన్నారు. ఈ ఘటనలపై స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు ఆందోళన వ్యక్తం చేశారు. "ప్రభుత్వ పాఠశాలలు సమర్థంగా నడవాలంటే, మౌలిక వసతుల పరిరక్షణకు అందరూ సహకరించాలి. ఇటువంటి చోరీ ఘటనలను నిర్లక్ష్యం చేయకుండా, గ్రామస్థులు జాగరూకతతో వ్యవహరించాలి" అని వారు అభిప్రాయపడ్డారు. స్థానిక పోలీసులు ఈ ఘటనపై దర్యాప్తు ప్రారంభించినట్లు తెలిపారు. గ్రామంలోని కొన్ని ప్రాంతాల్లో రాత్రి వేళల్లో గస్తీని పెంచేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు సమాచారం. పాఠశాలలో మౌలిక వసతుల సంరక్షణకు స్థానికులు, విద్యార్థుల తల్లిదండ్రులు సహకరించాలని యాజమాన్యం కోరుతోంది. ఈ ఘటనలపై సమాచారం ఉన్నవారు స్థానిక పోలీస్ స్టేషన్‌ను సంప్రదించాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాల రక్షణకు సమాజం మొత్తం బాధ్యత వహించాలని ఈ ఘటన మరోసారి గుర్తు చేస్తోంది.

# జిల్లా స్థాయి పోటీలకు ముగ్గురు విద్యార్థులు ఎంపిక

ప్రజా జ్యోతి జుక్కల్ ప్రతినిది జూన్ 18తెలంగాణ స్పోర్ట్స్ స్కూల్లో నాల్గవ తరగతిలో ప్రవేశం కోసం ముగ్గురు విద్యార్థులు ఎంపిక అయినట్లు మండల విద్యాధికారి ప్రవీణ్ కుమార్ తెలిపారు.పెద్ద కొడపగల్ మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో నిర్వహించిన పోటీలో సారిక (వడ్లం ),మోక్షిత (వడ్లం ),నవీన్ (రతన్ సింగ్ తండా ) ముగ్గురు విద్యార్థులు ఎంపిక అయినట్లు ఆయన తెలిపారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడాలకు సమయం ఇవ్వాలని సూచించారు. క్రీడాల వల్ల మానసిక ప్రశాంతత కాకుండా శారీరకంగా దృఢంగా ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం ఉన్నత పాఠశాల ప్రిన్సిపాల్ కమల,ప్రాథమిక పాఠశాల హెడ్ మాస్టార్ లక్య, మండల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాలొగొన్నారు.





# ప్రైవేటు పాఠశాలలా? పుస్తక వ్యాపార కేంద్రాలా?

**వ్యాపార కేంద్రాలుగా మారిన విద్యాలయాలు**

**నిబంధనలు పాటించని యాజమాన్యాలు**

**విద్యా వ్యవస్థను గ్రిప్ లో పెట్టుకుంటున్న యాజమాన్యాలు**

**డీఈవో మాటలు లెక్కచేయని ప్రైవేట్ యాజమాన్యాలు**

**ఆ జీవో జర్నలిస్టుల పిల్లలకు వర్తించవు**

**ఇష్టం ఉంటే చదివించండి లేదంటే టోటల్ ఫీ చెల్లించాల్సిందే..?**

**ప్రభుత్వ నిబంధనలు జిల్లా కేంద్రంలో, గాడి తప్పుతున్న విద్యా వ్యవస్థ..?**



(రామారెడ్డి జూన్ 18 ప్రజా జ్యోతి)కామారెడ్డి జిల్లాలోని ప్రైవేట్ విద్యాలయాలు పుస్తక విక్రయ కేంద్రాలుగా మారాయి. సరస్వతి నిలయాల్లో పుస్తకాల పేరిట విద్యార్థుల తల్లిదండ్రులను ప్రైవేటు విద్యాసంస్థల యాజమాన్యాలు నిలువు దోపిడీ చేస్తున్నాయి. "చదువు చారెడు బలపాలు దోసెడు" అనే విధంగా అడ్డగోలుగా పుస్తకాలను అంటగట్టి అందిన కాడికి దోచుకుంటున్నారు. విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పి ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దాల్సిన విద్యాలయాలు ఫక్తు వ్యాపార కేంద్రాలుగా మారాయి. ప్రైవేట్ విద్యా సంస్థలు దర్జాగా పాఠశాలలో పుస్తకాలు విక్రయిస్తూ వాణిజ్య కేంద్రాలుగా మారాయి. తమ పిల్లలకు నాణ్యమైన విద్య అందించాలన్న తల్లిదండ్రుల కోరికను కార్పొరేట్ పాఠశాలలు ఆసరాగా చేసుకొని అందిన గాడికి దోచుకుంటున్నాయి. విద్య విలువలను తుంగలో తొక్కి ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నాయి. పాఠశాలలో ఓ గదిలో పుస్తకాలను భద్రపరి పుస్తకాలు విక్రయిస్తున్నారు తల్లిదండ్రుల అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకున్న యాజమాన్యాలు అధిక ధరలకు విక్రయిస్తూ సొమ్ముచేసుకుంటున్నారు విద్యార్థులకు అన్ని సౌకర్యాలు కల్పిస్తూ విద్యనందించాల్సిన యాజమాన్యాలు ధనార్జన ధ్యేయంగా విద్యతో వ్యాపారం చేస్తూ అందిన కాడికి దండుకుంటున్నారు పాఠశాల సిబ్బంది ఎంత రేటు చెబితే అంతే ఒక్కో తరగతికి ఒక రేటు పెట్టి అమ్మకాలు చేస్తున్నారు. ఎమ్మార్పీ రేటుకు తగ్గకుండా అమ్మకాలు జరుపుతూ విద్యార్థుల తల్లి దండ్రుల వద్ద నుండి ఆర్థిక దోపిడీకి గురి చేస్తున్నారు. కొన్ని పాఠశాలల మేము విక్రయిస్తున్న సంగతి అధికారులకు తెలుసునని ఎవరికి చెప్పిన మాకేం కాదు అని బాహాటంగా చెప్పడం గమనార్హం. మరికొన్ని పాఠశాల రూటు మార్చి తమ పాఠశాలకు సమీపంలో గదిని అద్దెకు తీసుకొని ఎలాంటి అనుమతులు లేకుండానే యతేచ్చగా విక్రయాలు జరుపుతున్నారు. నర్సరీ నుండి మొదలుకొని పదవ తరగతి వరకు విద్యార్థులకు అవసరం లేకున్నా బండెడు పుస్తకాలు అంటగడుతూ వ్యాపారాన్ని మూడు పువ్వులు ఆరు కాయలుగా సాగిస్తున్నారు. ప్రభుత్వ నిబంధనలు బేఖాతరు చేస్తూ పాఠశాలలోనే పుస్తకాలు విక్రయిస్తున్న సంబంధిత విద్యాశాఖ అధికారులు అటువైపు కన్నెత్తి చూడకపోవడం పలు అనుమానాలకు తావిస్తున్నది. ప్రైవేట్ పాఠశాలల నిలువు దోపిడీ అరికట్టాల్సిన అధికారులు తనిఖీలు చేపట్టకపోవడంతోనే వారు ఆడిందే ఆట పాడిందే పాటగా మారిందని తల్లిదండ్రులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అధికారుల అండతోనే ప్రైవేటు విద్యాసంస్థల యాజమాన్యాలు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తూ అధిక ధరకు పుస్తకాలు విక్రయిస్తున్నారని విద్యార్థి సంఘం నాయకులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా నిబంధనలకు విరుద్ధంగా పుస్తకాలు విక్రయిస్తున్న పాఠశాలలను తనిఖీ చేసి వాటిపై తగు చర్యలు తీసుకోవాలని విద్యార్థి నాయకులు డిమాండ్ చేస్తున్నారు.



## రైతుల సమస్యలను పరిష్కరించడానికే భూభారతి

ఎల్లారెడ్డి జూన్– 18(ప్రజా జ్యోతి)ప్రభుత్వం రైతుల భూ సమస్యల పరిష్కారమే లక్ష్యంగా భూభారతి రెవెన్యూ సదస్సులను ఏర్పాటు చేయడం జరిగిందని అసిస్టెంట్ కలెక్టర్ విక్టర్ అన్నారు. ఎల్లారెడ్డి మండలంలోని అన్నసాగర్ గ్రామంలో భూభారతి రెవెన్యూ సదస్సులో తహసీల్దార్ ప్రేమ్ కుమార్ తో కలిసి పాల్గొన్నారు.సందర్భంగా వారు మాట్లాడుతూ.. రైతులకు భూ సమస్యలు ఉండడం వల్ల ప్రభుత్వం మరోసారి వాటిని సవరించేందుకు భూభారతి రెవెన్యూ సదస్సులను ఏర్పాటు చేయడమైందన్నారు. ఏమైనా సమస్యలు ఉన్న రైతులు ఈ సదస్సులో దరఖాస్తు చేసుకోవాలని వారు సూచించారు. అనంతరం అసిస్టెంట్ కలెక్టర్ విక్టర్ అన్నసాగర్ గ్రామ అంగన్వాడీ కేంద్రాన్ని పరిశీలించి చిన్నారుల సరదాగా ముచ్చటించారు. కార్యక్రమంలో తహసీల్దార్ ప్రేమ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## రెవెన్యూ సదస్సులో 2,403 దరఖాస్తులు

**-అత్యధికంగా అసైన్మెంట్ పట్టాల కోసం**

నాగిరెడ్డిపేట్,జూన్18(ప్రజాజ్యోతి):ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రెవెన్యూ సదస్సులో మండలంలోని వివిధ గ్రామాల నుంచి 2 వేల 403 దరఖాస్తులు వచ్చాయాని తహశీల్దార్ శ్రీనివాస్ రావు తెలిపారు.బుధవారం నాగిరెడ్డి పేట్ మండలంలోని ధర్మారెడ్డి గ్రామంలో నిర్వహించిన రెవెన్యూ సదస్సుల్లో దరఖాస్తులను స్వీకరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 3 నుంచి మండలంలోని వివిధ గ్రామాల్లో నిర్వహించిన రెవెన్యూ సదస్సులో బుధవారంతో ముగిశాయని వీటిలో అసైన్మెంట్ పట్టాలు,మిస్సింగ్ సర్వే నెంబర్,ప్రభుత్వ భూమి పట్టాల కొరకు అత్యధికంగా దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. భూ సమస్యలను పరిష్కరించేందుకే ప్రభుత్వం ధరణి స్థానంలో భూభారతి చట్టంను తీసుకువచ్చిందని భూభారతి రెవిన్యూ సదస్సులలో స్వీకరించిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి రెవిన్యూ రికార్డ్ లను సరిచూసుకుని రెవిన్యూ భూభారతి చట్టం మార్గదర్శకాల ప్రకారం పరిష్కరిస్తామని,అన్ని దరఖాస్తులను ఆన్లైన్ లో పొందుపరుస్తామని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ రాజేశ్వర్,ఆర్ఐ మహమ్మద్,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వర్షాలు లేక ముందుకు సాగని సాగు

**పత్తి పంట వేసిన రైతుల్లో ఆందోళన**



రాజంపేట జూన్ 18 (ప్రజా జ్యోతి)రాజంపేట మండలం లో వివిధ గ్రామాలు అర్గొండ, అన్నారం, బసవన్నపల్లి, ఆరేపల్లి, తలమడ్ల, శివాయిపల్లి, పొందుర్తి, మండలంలోని అనేక గ్రామాలలో వర్షాలు లేక వ్యవసాయం ముందుకు సాగక రైతుల్లో ఆందోళన చెందుతున్నారు. ఖరీఫ్ పంట కాలం ప్రారంభమై నెలరోజులు కావస్తున్నా.. ఆశించిన స్థాయిలో వర్షాలు కురవలేదు. తొలకరి జల్లులను నమ్ముకొని డ వేసిన విత్తనాలు మొలకెత్తలేదు. మొలకెత్తిన మొక్కలు ఎండలకు వాడిపోతున్నాయి. ఇక కొత్తగా విత్తనాలు వేసేందుకు భూమిలో పదును లేదు. కాగా దుక్కులు సిద్ధం చేసుకున్న రైతులు వర్షం ఎప్పుడు పడుతుందా.. విత్తనాలు ఎప్పు డు వేద్దామా అని ఆకాశం వైపు ఆశగా ఎదురుచూస్తున్నారు. వర్షాకాలంలో ఎంత త్వరగా విత్తనాలు వేస్తే.. చీడపీడలు, ప్రకృతి వైపరీత్యాల బారిన పడకుండా, పంటలు చేతికి వస్తాయని రైతుల నమ్మకం. అందుకోసమే జూన్ నెల ప్రారంభం నుంచే విత్తనాలు వేస్తారు. ఈసారి కాస్త ముందుగానే వర్షాలు కురియడంతో రైతులు ఆనందం వ్యక్తం చేశారు. జూన్కి ముందే దుక్కులు దున్ని తమ వ్యవసాయ క్షేత్రాలను సిద్ధం చేసుకున్న రైతులు ఎప్పటిలాగే పత్తి విత్తనాలు వేసుకున్నారు,. అంతలోనే వర్షం మొఖం చాటేయడంతో విత్తనాలను పురుగులు తినేస్తున్నాయి. అక్కడక్కడ కురిసిన వర్షానికి పత్తి మొలకలు వచ్చినా నీటి లభ్యత లేక ఆ మొక్కలు కూడా ఎండిపోయిన పరిస్థితి. కొన్ని చోట్ల నీటి లభ్యత ఉన్న రైతులు మాత్రం తమ పత్తి మొక్కలను కాపాడుకునే ప్రయత్నం చేస్తున్నారు. అధికంగా వర్షం పైనే ఆధారపడి వ్యవసాయం చేస్తుంటారు రైతులు. ఎప్పుడు వర్షాలు కురుస్తాయోనని రైతులు ఎదురుచూస్తున్నారు,

## రైతు భరోసా కోసం 20లోపు దరఖాస్తు చేసుకోవాలి:

**ఏవో శృతి**

రాజంపేట జూన్ 18 (ప్రజా జ్యోతి) రాజంపేట మండలంలోని అర్హత కలిగిన రైతులు రైతు భరోసా పథకానికి ఈ నెల 20వ తేదీ లోపు దరఖాస్తు చేసుకోవాలని మండల ఏవో శృతి ఓ ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ఇటీవల కొత్తగా భూములు కొనుగోలు చేసిన రైతులు, అలాగే పేర్లు మార్పులు చేసుకున్న రైతులందరూ తప్పకుండా రైతు భరోసా పథకానికి దరఖాస్తు చేయాలన్నారు. దరఖాస్తుతో పాటు పట్టా పాస్‌బుక్, ఆధార్ కార్డు, నామినీ ఆధార్, బ్యాంక్ సేవింగ్స్ ఖాతా వివరాలు జతపర్చాల్సి ఉంటుందని తెలిపారు. అన్ని డాక్యుమెంట్లతో రాజంపేటలోని రైతు వేదికలో దరఖాస్తులు సమర్పించాలని ఆమె సూచించారు.




## ఆదర్శ పాఠశాలకు కంప్యూటర్లు విరాళం

నాగిరెడ్డిపేట్,జూన్18(ప్రజాజ్యోతి):నాగిరెడ్డిపేట్ మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలకు హైదరాబాదుకు చెందిన శ్రీదేవి రత్నమాల,ఆమె కుమార్తెలు ప్రత్యూష,నేహా లు 5 డెస్క్ టాప్ లతో కూడిన కంప్యూటర్లను విరాళంగా అందజేసినట్లు ప్రిన్సిపాల్ రాంప్రసాద్ బుధవారం తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాఠశాలకు కంప్యూటర్లు అందజేసి విద్యార్థులకు సాంకేతిక పరంగా విజ్ఞానం అందించడం కోసం తోడ్పాడారని,విద్యార్థులు ప్రత్యేకంగా విజ్ఞానం పెంపొందించుకునేందుకు ఈ కంప్యూటర్లు తోడ్పడుతాయని దాతకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో దాతతో పాటు ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.




## నాకు టైం లేదు..!

- విటల్, కల్పిత వ్యాక్యం..!

రామారెడ్డి జూన్ 18 (ప్రజా జ్యోతి) గతంలో 12 గంటలు పైన పట్టే ప్రయాణం ఇప్పుడు నాలుగు గంటల్లో చేయగలుగుతున్నాం. అయినా నేను అంటూనే ఉంటాను

**నాకు టైం లేదని..!**

గతంలో పదిమంది ఉండే కుటుంబంలోంచి ఇప్పుడు ఇద్దరు ఉండే కుటుంబం

లోకి వచ్చాము ..అయినా నేను అంటూనే ఉంటాను

**నాకు టైం లేదని..!**

ఒక వార్త ఒక చోట నుంచి ఇంకొక చోటు చేరడానికి నాలుగు నుంచి ఆరు రోజులు పట్టేది ఇప్పుడు నాలుగు సెకన్లలో వెళ్ళిపోతుంది అయినా సరే నేను అంటూనే ఉంటాను

**నాకు టైం లేదని..!**

గతంలో మనకు ఇష్టమైన వాళ్ళని చూడడానికి నెలల కాలం పట్టేది ఇప్పుడు తలుచుకోగానే ఎదురుగుండగా కనబడుతున్నారు అయినా సరే నేను అంటూనే ఉంటాను

**నాకు టైం లేదని..!**

గతంలో ఇంటి నుంచి ఇంటికి వెళ్లడానికి గాని, మెట్లు ఎక్కి పై అంతస్తు వెళ్ళడానికి కానీ శక్తి సమయము రెండు కావాలి. ఇప్పుడు నిమిషం కన్నా తక్కువ టైంలో పై అంతస్తులోకి వెళ్ళిపోతున్నాం. అయినా సరే నేను అంటాను

**నాకు టైం లేదని..!**

గతంలో పోస్ట్ ఆఫీస్ లోను బ్యాంకు లోను గంటకు పైగా పని కోసం పెద్ద లైన్లో నిలబడి ఎదురు చూడాల్సి వచ్చేది, కానీ ఇప్పుడు సెకండ్లలో మన పనులు అయిపోతున్నాయి అయినా సరే నేను అంటాను

**నాకు టైం లేదని..!**

గతంలో మెడికల్ టెస్టు రిపోర్టులు రావడానికి రోజులు పట్టేది .ఇప్పుడు చిటికలో రోగ నిర్ధారణ జరిగిపోతోంది. అయినా సరే నేను అంటాను

**నాకు టైం లేదని..!**

మరి నేను హోండా యాక్టివా హ్యాండిల్ ఒక చేత్తో పట్టుకుని, రెండో చేత్తో ఫోను మేడ వంచి పక్కగా పెట్టి మాట్లాడుతూ డ్రైవ్ చేసుకుని వెళ్ళిపోతున్నాను ఎందుకంటే బండి ఆపి పక్కన నిలబడి మాట్లాడే అంత

**టైం నాకు లేదు కాబట్టి..!**

కారు నడుపుతున్నప్పుడు కూడా అప్పుడప్పుడు రోడ్డు కేసు చూస్తూ ఒక చేత్తో స్టీరింగ్ పట్టుకుని రెండవ చేత్తో వాట్సప్ చూస్తూ లేదా మొబైల్ మాట్లాడుతూ నేను డ్రైవింగ్ చేస్తాను ఎందుకంటే కారు ఆపి మాట్లాడి వెళ్ళేటంత

**టైం నాకు లేదు కాబట్టి..!**

ఒక ట్రాఫిక్ సిగ్నల్ దగ్గర లైన్లో బళ్ళు ఆగినప్పుడు నేను పక్కనుంచి వెళ్లి మూడో లైన్ తయారుచేసి అక్కడ బండి ఆపుతాను ,ఎందుకంటే నాకు ఇంత లైన్లో నిలబడి ఎదురు చూసే

**టైం నాకు లేదు కాబట్టి..!**

పదిమందిలో నేను ఉన్నప్పుడు కూడా అసహనంగా మొబైల్ పట్టుకుని వాట్సప్ మొత్తం పైకి కిందకి జరుపుకుంటూ ఉంటాను ,కానీ సరిగ్గా మనసు విప్పి ఎవరితోనో మాట్లాడను ఎందుకంటే

**టైం నాకు లేదు కాబట్టి..!**

రాత్రి పొద్దు పోయే దాకా ఐపీఎల్ మ్యాచ్లు చూస్తూనే ఉంటాను, ఇన్స్టాలో వీడియోలు చూస్తూనే ఉంటాను ,పొలిటికల్ వార్తలు వీడియోలు చూస్తూనే ఉంటాను ,సినిమా వాళ్ళ పనికిమాలిన రీల్స్ చూస్తూనే ఉంటాను, కానీ నా కోసం నేను కొద్దిపాటి సమయాన్ని కూడా కేటాయించుకోలేకపోతున్నాను ఎందుకంటే

**నాకు టైం లేదు కాబట్టి..!**

ఎంతో కష్టపడి జీవితాన్ని సింపుల్ గా స్పీడ్ గా పనులన్నీ అయ్యేట్లు చేసుకోగలిగిన.. ఇంకా అంటూనే ఉంటాను

**నాకు టైం లేదు అని..!**

మనకి 24 గంటల సుదీర్ఘ సమయాని ఇచ్చినప్పటికీ మనం టైముని నిర్దాక్షిణ్యంగా చంపేస్తూ మళ్ళీ

నాకు టైం లేదు అంటూ టైంనే తిడతాం..!

మరి ఇవే 24 గంటలు మన అమ్మ నాన్నలకి ఉన్నాయి కదా అందులోనే వాళ్లు కనీస సౌకర్యాలతో ఎంత చక్కగా ఆనందంగా సమయాన్ని ఉపయోగించుకున్నారు ఒకసారి ఆలోచించండి

కాబట్టి నాకు టైం లేదు అనడం కేవలం మన ఫెయిల్యూర్ మాత్రమే అని ఒప్పుకోవడం

కాదంటారా? ఒక్కసారి ఆలోచించి సమాధానం చెప్పండి.ఎక్కడో చదివిన 4 ఇంగ్లీష్ లైన్లోకి నా కూ కలిగిన భావనలు స్వేచ్ఛనువాదంగా రాశాను ఎందుకంటే ఇది మీ అందరికీ చెప్పడానికి

**నాకు టైం ఉంది కాబట్టి..!**



### జాతీయ రహదారి సిబ్బంది అజాగ్రత్త...

## వ్యక్తికి తీవ్ర గాయాలు

నాగిరెడ్డిపేట్,జూన్18(ప్రజాజ్యోతి):నాగిరెడ్డిపేట్ మండలంలో నూతనంగా నిర్మిస్తున్న జాతీయ రహదారి 765-డీ పనులను సిబ్బంది అజాగ్రత్తగా చేపట్టడంతో మల్తూమ్మేద గ్రామ శివారు ప్రాంతంలో వ్యక్తి ద్విచక్ర వాహనంపై నుంచి పడి తీవ్ర గాయాలపాలైనట్లు స్థానికులు తెలిపారు.స్థానికుల కథనం ప్రకారం మల్తూమ్మెద గ్రామానికి చెందిన దిగంబర్ శర్మ పంతులు పని నిమిత్తం ఎల్లారెడ్డి వెళ్లి వస్తుండగా,మాల్తుమ్మెద శివారులో నిర్మిస్తున్న రహదారిపై ఉన్న డాంబర్ ను కూలీలు రోడ్డు పై నుంచి చిమ్మారు.వ్యక్తి రాని గమనించని కూలీలు.తమ పని చేసుకుండడంతో ద్విచక్ర వాహనంలో డాంబర్ ముద్ద ఇరుక్కొని బండిపై నుంచి వ్యక్తి పడ్డాడు. దింతో వ్యక్తికి తీవ్ర గాయాలు కావడంతో హుటాహుటిన చికిత్స నిమిత్తం అంబులెన్సు సహాయంతో మెదక్ లోని ఓ ప్రైవేట్ అసుపత్రికి తరలించగా అక్కడి డాక్టర్ల సూచన మేరకు మెరుగైన చికిత్స నిమిత్తం హైదరాబాద్ కు తరలించారని కాగా రోడ్డు సిబ్బంది అజాగ్రత్త అలసత్వం వలన ఈ ప్రమాదం జరిగిందని సూపర్వైజర్ రాంరెడ్డి తో స్థానికులు వాగ్వాదానికి దిగారు.దింతో పోలీసులు కల్పించుకొని ఇరు పక్షాలను నచ్చచెప్పడంతో గొడవ సద్దుమణిగినట్లు స్థానికులు తెలిపారు.